లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ దవాఖానలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో 236వ రోజు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ కోశాధికారి లయన్ నాగేంద్రం, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి కోశాధికారి శైలజ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం తో పాటు బిర్యానీ అరటి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, అర్చన శివకుమార్,నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దవాఖాన లో అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుంది అని లయన్ నాగేంద్రం శైలజ దంపతుల సందర్భంగా వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న నాగేంద్రం శైలజ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రాధాకృష్ణ, సెక్రటరీ సంజయ్ గుప్తా, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, అజయ్,ఎల్లం రాజు, డాక్టర్ నర్సింలు,లయన్ శ్రీధర్ పాల్గొన్నారు.

దుకాణాలు బంద్ చేసి.. కూరగాయ వ్యాపారుల నిరసన

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో ప్రతిష్మాత్మకంగా నిర్మించిన సమీకృత మార్కెట్‌లో కూరగాయల మార్కెట్ వ్యాపారులు గురువారం దుకాణాలు బంద్‌చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గజ్వేల్ సమీకృత కూరగాయల మార్కెట్ సంఘం ఆధ్వర్యంలో ఆర్‌డీఓ బన్సి లాల్, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ సంఘం అధ్యక్షుడు వేల్పుల రామచంద్రం, గౌరవ అధ్యక్షుడు కొలిచెలిమె స్వామి మాట్లాడుతూ. గత ప్రభుత్వం అధునాతన సమీకృత మార్కెట్‌ను నిర్మించి వీధి వ్యాపారులకు అన్ని సౌకర్యాలు కల్పించిందన్నారు. మార్కెట్ లోపల మాత్రమే కూరగాయలు విక్రయించాలని మార్కెట్ నుంచి ఒక కిలోమీటర్ వరకు రోడ్డుపై ఎవరు విక్రయించకూడదని.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిందన్నారు. అయితే గత రెండు నెలలుగా రోడ్డుపై వ్యాపారాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని వారు వాపోయారు. రోడ్డుపై కూరగాయలు విక్రయించడంతో మార్కెట్లోకి వినియోగదారులు రాకపోవడంతో వ్యాపారాలు సన్నగిల్లితున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రోడ్లపై విక్రయాలు నిలిపివేసే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



సెంట్రింగ్ డబ్బాల దొంగల ముఠా అరెస్ట్

-జిల్లాలో 11 చోట్ల దొంగతనాలు

-ఇద్దరి అరెస్ట్.. 17 మంది కోసం గాలింపు

నవతెలంగాణ-వర్గల్

సెంట్రింగ్ డబ్బాల దొంగతనానికి పాల్పడుతున్న ముఠాను గౌరారం పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ ముఠా అనేక చోట్ల దొంగతనానికి పాల్పడ్డారు. గౌరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గజ్వేల్ ఏసీపీ బాలాజీ ఆదేశాల మేరకు.. గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శివకుమార్ సిబ్బందితో కలసి గురువారం ఉదయం మండలంలోని గౌరారం కామన్ వద్ద వాహన తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో అశోక్ లేలాండ్ వాహనంలో సెంట్రింగ్ డబ్బలతో ఉన్న వాహనంతో కొంతమంది అనుమానాస్పదంగా కనిపించి.. తప్పించుకునే ప్రయత్నం చేశారు. దాంతో వాహనాన్ని, వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణ తరువాత తాము కొన్ని రోజులుగా మెదక్, సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సెంట్రింగ్ డబ్బాలు దొంగిలించి హైద్రాబాద్‌లో ఉన్న మరో వ్యక్తికి స్క్రాప్‌లో అమ్ముతున్నట్టు ఒప్పుకున్నారు. ఈ ముఠా గతంలో సిద్దిపేట 1 టౌన్, 2 టౌన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, శివంపేట, మెదక్‌రూరల్, నర్సాపూర్ స్టేషన్ల పరిధిలో 11 చోట్ల దొంగతనాలు చేశారని పోలీసులు తెలిపారు. ఈ మూఠాలోని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు పంపుతామని మిగతా 17 మందిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

రైతులు ఆందోళన చెందొద్దు..

విద్యుత్ సరఫరా చేస్తాం

- సిద్దిపేటలో పేలిన ట్రాన్స్‌ఫార్మర్స్ దృష్టా.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో పేలిపోయిన 220 కెవి ట్రాన్స్‌ఫార్మర్ వల్ల రైతులకు, గృహ అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని, ఆందోళన చెందొద్దని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం రాత్రి సిద్దిపేట పట్టణంలోని విద్యుత్ కేంద్రంలో 220 కె.వి ట్రాన్స్‌ఫార్మర్స్ పేలిపోయిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహ, వాణిజ్య అవసరాలతో పాటు వ్యవసాయ అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే హైదరాబాద్ నుంచి ట్రాన్స్కో డైరెక్టర్ జగత్ రెడ్డి, జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ ఎస్ఇ, అగ్నిమాపక శాఖ అధికారులు వచ్చి పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు వ్యాపించకుండా చర్యలు తీసుకొని, సమీపంలోని ట్రాన్స్ పార్మర్ నుండి గృహ అవసరాలకు విద్యుత్ పునరుద్ధరించడం జరిగిందన్నారు. గురువారం ఉదయం 5 గంటలకు వ్యవసాయానికి కూడా విద్యుత్ సరఫరా చేసినట్టు చెప్పారు. విద్యుత్ ప్రమాదానికి కారణాలను తెలుసు కునేందుకు, నష్టం అంచనా వేయడానికి ప్రాథమిక విచారణ జరిపించేందుకు ప్రభుత్వం తరపున అధికారులను ఆదేశి స్తామని తెలిపారు. పేలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చాలా పాతది, అది ఇప్పటికే దానికి కెపాసిటీ మించి పని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, అత్తు, సూర్య వర్మ సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, విద్యుత్ ఎస్ఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.





సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్న మంత్రి పొన్నం

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని సమ్మక్క-సారలమ్మల గద్దెలను మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం దర్శించుకున్నారు. అమ్మవారికి నిలువెత్తు బంగారాన్ని సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు అందరూ చల్లగా ఉండాలని, రాబోయే కాలంలో మంచి వర్షాలు పడి రైతులు అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు చెప్పారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని అమలై ప్రజలందరికీ లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వానికి మార్గదర్శనమిచ్చి ఆశీర్వదించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి , చిత్తారి రవీందర్ పద్మ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు అండగా సీఐటీయూ

- రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- సీఐటీయూలో చేరిన పలువురు బీఆర్ఎస్‌కేవీ, బీఎంఎస్ కార్మికులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికుల కష్ట సుఖాల్లో ఎల్లప్పుడూ సీఐటీయూ అండగా నిలుస్తున్నదని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు అన్నారు. పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో గురువారం జరిగిన కిర్బీ కార్మిక సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, కిర్బీ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు ఆధ్వర్యంలో 25 మంది బీఆర్ఎస్‌కేవీ, బీఎంఎస్ కార్మికులు సీఐటీయూలో చేరారు. వారికి కండువలు కప్పి సాధారణంగా యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చుక్క రాములు మాట్లాడుతూ.. కార్మికుల కష్ట సుఖాలలో పాలు పంచుకునేది కేవలం సీఐటీయూ నేనని అన్నారు. కార్మికులకు రావాల్సిన చట్టపరమైన సౌకర్యాలు, మెరుగైన వేతన ఒప్పందాలు సీఐటీ యూకే సాధ్యమన్నారు. కిర్బి పరిశ్రమలో కార్మికుల పక్షాన నిలుస్తుండడం వల్లనే వరుసగా మూడోసారి కార్మికులు సీఐటీయూను ఆదరించారని గుర్తు చేశారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉండడం వల్లనే కార్మికులకు చట్టపరమైన సౌకర్యాలు కల్పించడం సాధ్యమైందన్నారు. బీఆర్ఎస్‌కేవీ, బీఎం ఎస్ కార్మికులు సీఐటీయూలో చేరడం వల్ల మరింత అదనపు బలం చేకూరిందన్నారు. ఈ సందర్భంగా చేరిన కార్మిక సోదరులందరికీ విప్లవ అభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిర్బీ యూనియన్ ప్రధాన కార్యదర్శి వీఎస్ రాజు, యూనియన్ సభ్యులు నాగ ప్రసాద్, ఏడుకొండలు, విటల్, శంకర్, లగస్, లక్ష్మణ్ తదితర కార్మికులు పాల్గొన్నారు.



తోషిబాలో చారిత్రాత్మక వేతన ఒప్పందం

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు మండలంలోని రుద్రారంలోని తోషిబా కంపెనీలో సీఐటీయూ పోరాటాల ఫలితంగా చారిత్రాత్మక వేతన ఒప్పందం జరిగింది. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్, తోషిబా యూనియన్(సీఐటీయూ) నాయకత్వంలో యాజమాన్యంతో అనేక సార్లు చర్చలు జరిపింది. 35 మిటింగ్స్ నిర్వహించి మేనేజ్‌మెంట్‌తో చర్చలు జరిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన వేతన ఒప్పందం కుదిరిందని కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సీఐటీయూ యూనియన్ అనేక సార్లు యాజమాన్యంతో చర్చలు జరిపింది. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (జేసీఎల్) సమక్షంలో తోషిబా హెచ్ డైరెక్టర్ నాగసుఖసాను, హెచ్‌ఆర్ సీనియర్ జనరల్ మేనేజర్ జి.రామకృష్ణ, నారాయణమూర్తి, ఎస్.రామకృష్ణతో పాటు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లిఖార్జున్, తోషిబా యూనియన్ జనరల్ సెక్రటరీ, ఆర్. అనంతరావు, ఛీఫ్ వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరెడ్డి వేతన ఒప్పందంపై సంతకాలు చేశారు. మెరుగైన వేతన ఒప్పందం కుదరడంతో 1127మంది కార్మికులు సంతోషంగా ఉన్నారు.

పకడ్బందీగా ఇంటర్, టెన్త్ పరీక్షలు

- మాస్ కాపీయింగ్‌కు అవకాశమివ్వొద్దు
- తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, ప్యాన్స్ సౌకర్యాలుండాలి
- పరీక్షా కేంద్రాల్లో నిరంతర నిఘా, తనికీలు
- పరీక్షలకు ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రతలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటర్ పరీక్షలు ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు జరగనున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 17665 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, వీరిలో 15984 మంది జనరల్, 1681 మంది వృత్తి విద్యలో పరీక్షలు రాయనున్నారన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి



18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయన్నారు. పదో తరగతి పరీక్షలకు జిల్లాలో 121 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 22045 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 11134 మంది బాలురు, 10911 మంది బాలికలున్నారని వివరించారు. ప్రశ్నాపత్రాలను భద్రపర్చేందుకు 17 పోలీస్‌స్టేషన్లను గుర్తించామన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్స్ వస్తువులను అనుమతించకూడదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొకుండా చూడాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, ప్యాన్స్, టాయిలెట్స్ సౌకర్యం, ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా సమయాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సులను నడిపించాలన్నారు. ఒక నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. ఎప్పటికప్పుడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించాలన్నారు. వివిద శాఖల అధికారులందరూ సమన్వయంతో ఇంటర్, టెన్త్ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడా మాస్ కాపింగ్‌కు అవకాశం ఇవ్వొదన్నారు. మాస్ కాపీయింగ్ జరిగినట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తప్పులు చేసి ఇబ్బందులు పడకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కంటే నాణ్యమైన ఫలితాలే అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎఎస్పీ సంజీవరావు, డీఈఓ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్ఓ గాయత్రి, ఆర్డీఓలు రవీందర్‌రెడ్డి, రాజు, పాండు, ట్రాన్స్‌కో టెక్నికల్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎంపీఐ లావణ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-చేర్యాల

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సీఐ ఎల్.శ్రీను అన్నారు. మండల కేంద్రంలోని ప్రెసెంటేషన్ హై స్కూల్‌లో గురువారం విద్యార్థులు, మహిళల రక్షణ చట్టాల గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ బాడ్ టచ్, అంశాల గూర్చి వివరించారు. అనంతరం సీఐ శ్రీను మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు ఇవ్వొద్దన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలన్నారు. చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించిన వారేనని గుర్తు చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు, పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, సోషల్ మీడియా వల్ల జరిగే నష్టాలు, లాభాలు, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవలు, మహిళలు గృహహింస, వరకట్నం, శారీరకంగా మానసికంగా హింస వంటి అంశాలు, స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లార్డ్ మేరీ, అధ్యాపకులు, హుస్నాబాద్ షీ టీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ శివారులోని రోళ్లబండ సమీపంలో అక్రమంగా బోలోరో వాహనంలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఓ వాహనంలో 12 టన్నుల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సమాచారం తెలుసుకున్న టాస్క్ ఫోర్స్, చేర్యాల పోలీసులు గురువారం పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్, చేర్యాల ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల మేరకు టీఎస్ 36 టీ ఏ 3011 నెంబర్ గల బోలోరో వాహనంలో ఆకునూరు గ్రామానికి చెందిన నూనె శేఖర్, నల్లమల శ్రీధర్, కళ్యాణపురం సిమిలర్ చుట్టుపక్క గ్రామాలలో ప్రభుత్వ రేషన్ బియ్యం 12 టన్నులు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు రైస్ మిల్‌కు అమ్మడానికి తరలిస్తున్నారని తెలుసుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి వాహనములో ఉన్న బియ్యాన్ని స్వాధినం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా చేసినా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా అలాంటి నేరాలకు పాల్పడితే సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667447, 8712667446, డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు.

అవకాశాలను అందిపుచ్చుకోండి

'హవానా' ప్రారంభోత్సవంలో పిలుపునిచ్చిన బీఎస్ఎన్ఎల్ జీఎం రాజేశ్వరి





నవతెలంగాణ-పటాన్‌చెరు

టెలీ కమ్యూనికేషన్స్ రంగంలో 5జీ సాంకేతికతను అమలు చేస్తున్న ప్రస్తుత తరుణంలో స్టార్టప్లను భారత ప్రభుత్వం ప్రోత్సహి స్తోందని, ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని వర్ధమాన ఇంజనీర్లకు సంగారెడ్డిలోని భారతీయ సంచార నిగం (బీఎస్ఎన్ఎల్) ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ డి.రాజరాజేశ్వరి పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'హవానా' పేరిట నిర్వహిస్తున్న రెండ్రోజుల జాతీయ సాంకేతికోత్సవాన్ని గురువారం జ్యోతి ప్రజ్వలనతో ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్‌లో తన ఇరవై ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం, అందులో సాంకేతిక పరిజ్ఞానం ఎదిగిన తీరును రాజేశ్వరి వివరించారు.సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేది ఇంజనీర్లని ఎటిఐ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి గంగాధర్ గుడే అన్నారు. మనదేశం నుంచి వస్తున్న ఆవిష్కరణలు, వ్యవస్థాపకతను ఆయన బహుదా ప్రశంసించారు. ఈ రెండు రోజుల సాంకేతికోత్సవం విద్యార్థుల్లో మరిన్ని ఆలోచలను, సృజనాత్మకతను ప్రేరేపిస్తుందన్న విశ్వాసం వ్యక్తపరిచారు. సాంకేతికత యొక్క ఆచరణాత్మక అనుభవ ఆవశ్యకతను ఫీనిక్స్ గ్లోబల్ సహ వ్యవస్థాపకుడు ఆయుష్ గోస్వామి నొక్కి చెప్పారు. విభిన్న నైపుణ్యాలు, జ్ఞానాన్ని పొందడం ద్వారా విద్యార్థులు తను పరిధులను విస్తృతం చేసుకోవాలని కోరారు. ఇంజనీ రింగ్ రంగంలో మంచి భావ ప్రకటనా నైపుణ్యం, వ్యాపార చతురత అవసరమని స్పష్టీకరించారు. వచ్చే ఏడాది నుంచి దేశవ్యాప్తంగా విద్యార్థులను ఆహ్వానిస్తూ గీతమ్ లో పెద్దయెత్తున సాంకేతికోత్సవాన్ని నిర్వహించడానికి ప్రణాళికలు రచిస్తున్నట్లు గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి ప్రకటించారు. ఇటీవల భారత నౌకదళంతో గీతం అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుందని, త్వరలో భారతీయ వాయుసేనతో కూడా అవగాహన ఒప్పందంపై సంతకం చేయబోతున్నట్టు ఆయన తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎలక్ట్రికల్ వైహికల్ టెక్నాలజీ, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి సలు రంగాలలో కొత్త కోర్సులను గీతమ్‌లో ప్రారంభిం చబోతున్నట్టు ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి చెప్పారు. 'హవానా' నిర్వాహకుడు ఎం. నరేష్ కుమార్ ఆర్థిక సౌజన్యం అందజేసిన, ఇందులో పాల్గొంటున్న విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రెండు రోజుల సాంకేతికోత్సవంలో రోబో రేస్, ఇ-స్పోర్ట్స్, హ్యాకథాన్ వంటి వివిధ సాంకేతిక పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు. ఇందులో దేశ నలుమూలలకు చెందిన 30 కళాశాలల నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, విద్యార్థి విభాగం జీ-ఎలక్ట్రా అధ్యక్ష, ఉపాధ్యక్షులు సి.దీపక్, అమూల్య, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గీతా భూపాల్‌రెడ్డి కళాశాల 16వ వార్షికోత్సవం

కళాశాలలో ఆడిటోరియం నిర్మాణానికి సహకరిస్తా : జెడ్పీచైర్‌పర్సన్ మంజుశ్రీ

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని గీతా భూపాల్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల 16వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. మాజీ ప్రోటెమ్ చైర్మెన్ భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వంపైన ఆధారపడకుండా.. కార్పొరేట్ స్థాయిలో సొంత నిధులతో మరియు ఇతరుల సహాయంతో గీతా భూపాల్‌రెడ్డి జూనియర్ కళాశాలను నిర్మించడం ఎంతో అభినందనీ యమన్నారు. 30 మందితో ప్రారం భమైన ఈ కళాశాలలో నేడు 1200 మంది వరకు విద్యా ర్థులు చదువుతుండడం సంతోషాన్ని కలిగించిందన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత రంగాల్లో సీటు సంపాదించడం చూస్తుంటే ఈ కళాశాల పట్ల భూపాల్‌రెడ్డికి ఎంత శ్రద్ధ



ఉందో తెలుస్తున్నదన్నారు. ఈ కళాశాలలో ఆడిటోరియం నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తానన్నారు. మాజీ ప్రోటెమ్ చైర్మెన్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత విద్యార్థుల కోసం అందరి సహాయ సహకారాలతో ఈ కళాశాలను నిర్మించానన్నారు. ప్రతి ఒక్కరూ తనకు ఉన్నంతలో ఇతరులకు సహాయపడాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేసినప్పుడే ఆ నాయకుడికి ప్రజల్లో సరైన గుర్తింపు ఉంటుందన్నారు. తాను తన కుటుంబం ఈ కళాశాల అభివృద్ధికి అన్నివేళలా సహకరిస్తామన్నారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప, సింధు, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, ఆదర్శ రెడ్డి, సిఐ నరేందర్ రెడ్డి, ఎస్సై శశికాంత్, ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్, పటాన్చెరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్, పరమేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
శుక్రవారం | 23 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

ఎస్‌వి జూనియర్ కాలేజ్‌లో ఘనంగా ఫేర్‌వెల్ పార్టీ

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి ఎస్‌వీ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులకు స్థానిక జీఆర్‌కె గార్డెన్‌లో ఫేర్‌వెల్ పార్టీని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రాష్ట్ర యువ జన సంఘాల అధ్యక్షులు డా.కూన వేణు హాజరై విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇష్టంతో చదివి పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి కాలేజ్ అధ్యాపక బృందం, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ కోసం సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. ప్రభాకరరావు అధ్యక్షతన గురువారం జిల్లా కోర్టులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హనుమంత రావు ఆధ్వర్యంలో బ్యాంకు, ఇన్సూరెన్సు, చిట్‌ఫ ండ్స్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. ప్రభాకరరావు మాట్లాడుతూ.. మార్చి 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, బ్యాంకు మొం డి బకాయిలు, చిట్‌ఫండ్, ఈపి కేసులు, రాజీపడే అన్ని కేసులను త్వరితంగా పరిష్కారం అయ్యే విధంగా.. కేసులను ఎక్కువ సంఖ్యలో పరిస్కరించేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు ఇన్సూరెన్సు, చిట్ ఫండ్స్ అధికారులు, అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ అధికారులను సన్మానించిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణానికి ఇటీవలే బదిలీపై వచ్చిన డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ రవి, ఎస్సై లక్ష్మారెడ్డిలను జహీరాబాద్ రేషన్ డీలర్స్ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సద్రొద్దిన్ గౌరీ, మచ్చెందర్, జెగదేశ్వర్‌లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులను సన్మానించారు.



అనుమానాస్పదంగా కనిపిస్తే '100'కి సమాచారం ఇవ్వండి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎవరైనా అనుమానాస్పదంగా, అపరిచితంగా కనిపిస్తే వెంటనే 100కి డయల్ చేయాలని పట్టణ సీఐ ఎన్. శ్రీధర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో చిన్నపిల్లలను కిడ్నాప్ చేస్తున్న గ్యాంగులు వచ్చాయంటూ వాట్సప్, ఇతర సోషల్ మీడియాలో మెస్సేజ్‌లు చక్కర్లు కొడుతున్నాయ న్నారు. వాటిని చూసి సామాన్య ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు. కాబ ట్టి ఇలాంటి విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరు కొత్తగా, అనుమానాస్పదంగా, అపరిచితంగా కనిపించినా వెంటనే 100కి సమాచారం ఇవ్వాలన్నారు. అంతేకానీ అలాంటి అపరిచితులు/ కొత్త వ్యక్తులు కిడ్నాపర్లు అనే అనుమానంతో బంధించడం, కొట్టడం లాంటివి చేయకూడదన్నారు. అలా చేసిన వ్యక్తులను, (వారిని బంధించి కొట్టిన వ్యక్తులపై) చట్టరీత్య చర్యలు తీసుకొని నాన్ బెయిలబుల్ సెక్షన్స్‌లో కేసు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు.



జిన్నారం నుంచి బొంతపల్లి వరకు పాదయాత్ర

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారం నుంచి బొంతపల్లి వరకు గురువారం జిన్నారం మండల శాఖ హిందూ జాగరణ చైతన్య సమితి, శివస్వాముల బృందం ఆధ్వర్యంలో గురువారం యువకులు అయె ధ్యలో భవ్య రామ మందిరం మాస ఉత్సవాలను పురస్కరించుకొని పాదయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాగరణ చైతన్య సమితి అధ్యక్షులు వడ్ల ఆనంద్ చారి, గౌర్ల శ్రీనివాస్, కుర్మ రవీందర్ యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, వంగేటి రాజి రెడ్డి ,మ్యాదరి శంకరయ్య బండి మహేందర్ గౌడ్, బుర్రెడ్డి గారి రాజేందర్ రెడ్డి, పల్నాటి భాస్కర్, పల్నాటి శ్రీనివాస్, యాదం వినోద్ గుప్తా ,వడ్ల రామమూర్తి చారి, గవిండ్ల రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో రాములుకు ఘన వీడ్కోలు

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు నిర్వర్తించి వికారాబాద్ జిల్లాకు బదిలీ అయిన ఏ.రాములును సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ బృందం జిన్నారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వేరువేరుగా ఘనంగా వీడ్కోలు పలికారు. నూతన ఎంపీడీవో అరుణను శాలువాలతో సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిన్నారం ఎంపీడీవోగా రాములు చేసిన సేవలను ప్రశంసిస్తూ మండల అభివృద్ధికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ ఎంపీడీవో అయిన రాములు జిన్నారం నుంచి బదిలీపై వెళ్లడం ఒకింత వెలితిగా అనిపిస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులకు బదిలీలు సహజ మన్నారు. జిన్నారం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది బదిలీపై వెళ్లిన రాములను, బదిలీపై ఇక్కడికి వచ్చిన అరుణ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన అరుణ మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వీడ్కోలు సమావేశంలో ఎంపీడీవో రాములు అందరినీ ఆప్యాయంగా పలకరించి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యా లయం సూపరింటెండెంట్ రాములు, అండూర్ మాజీ సర్పంచ్ సయ్యద్ ఖదీర్, నాయకులు ప్రభాకర్ రెడ్డి ఎంపీ ఓ సంతోష్ కుమార్. సూపర్డెంట్ రాములు. ఎంపీటీసీ జనాభాయి, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్ కోరబోయిన నరేష్, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



జహీరాబాద్‌లో 'దొంగల' భయం



- పోలీస్ అధికారులు మారినప్పుడల్లా వరుస చోరీలు..
- ఒకేరాత్రి పట్టణంతో పాటు.. చుట్టు పక్కల గ్రామాల్లోనూ చోరీలు
- నూతన అధికారులకు సవాల్ విసురుతున్న కేటుగాళ్లు
- భయాందోళనలో స్థానికులు

జహీరాబాద్‌ను దొంగల భయం వెంటాడుతోంది. ఒకేరాత్రి కాపు కాసి ఏడు ఎనిమిది చోట్ల కేటుగాళ్లు చోరీలకు పాల్పడుతున్నారు. పక్కా ప్రణాళికలతో దొంగతనాలు చేసి.. నగదుతోపాటు విలువైన వస్తువులు, బంగారం, వెండిని కొల్లగొడుతున్నారు. అయితే ఇందులో విచిత్రం ఏమంటే.. పోలీసు అధికారులు బదిలీపై వెళ్లినప్పుడు పక్కాగా చోరీ ఘటనలు పునరావృతం అవుతున్నాయి. నూతనంగా బాధ్యతలు చేపడుతున్న పోలీసులకు ఓ బలమైన సవాల్ విసురు'తూ దుండగులు దొంగతనాలు చేస్తున్నారు. అయితే ఒకేసా రి చాలా చోట్ల దొంగతనాలు జరగుతుండడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

మూడ్రోజుల క్రితం జహీరాబాద్ పట్టణంలోని పలు చోట్ల ఇంటి తలుపులు, వైన్స్, బట్టల, కిరణా దుకాణాల షెటర్లన ు పగులగొట్టి దొంగల బీభత్సం సృష్టించిన విషయం విధితమే. ఇలాంటి మూకుమ్మడి దొంగతనాలు గతంలోనూ జరిగాయి. కానీ ఇందులో కామన్‌గా ఉన్న పాయింట్ ఏంటంటే.. ఈ మూకుమ్మడి దొంగతనాలు జరిగే సమయంలో అక్కడ పోలీసు అధికారులు బదిలీపై వెళుతున్నారు. ఇక్కడి అధికారులు సరిగ్గా బదిలీపై వెళ్లే క్రమంలో దొంగలు మూకుమ్మడి చోరీలకు పాల్పడుతూ హల్చల్ సృష్టిస్తున్నారు. గతంలో కూడా అధికారుల బదిలీలు జరిగి నప్పుడు పట్టణంలోని సుభాష్ గంజ్‌లో వ్యాపార సముదా యాల షెటర్లను పగలగొట్టి.. అందులో నుంచి నగదును దోచుకెళ్లారు. ఈ సంఘటన సీసీకెమెరాల్లో కూడా రికార్డు అయింది. మళ్లీ ఇప్పుడు పోలీసు అధికారులు బదిలీపై వెళ్లిన నేపథ్యంలో.. మూడ్రోజుల క్రితం పట్టణంలోని బట్టల దుకాణాల్లో, కిరాణా, వైన్ షాపుల వద్ద ఒకేసారి ఐదు చోట్ల దొంగలు చోరీలకు పాల్పడ్డారు. అయితే ఈ సంఘటనలు సీసీకెమెరాల్లో రికార్డు అయ్యాయని నిందితుల ముఖాలు కూడా సీసీకెమెరాల్లో రికార్డు అయిందని.. అయినప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా డీఎస్పీ, సీఐ, ఎస్ఐలకు మాత్రమే ఇక్కడి నుంచి స్థానచలనం జరిగింది.. కానీ తరచూ పెట్రోలింగ్ నిర్వహించి పట్టణంలో శాంతిభద్రతలు కాపాడేట కింది స్థాయి సిబ్బంది మాత్రం యథావిధిగా విధులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ దొంగలు తమ 'చేతికళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అధునూతన ఆయుధాలతో ఒకే నిమిషంలో షెటర్లకు సంబంధించిన తాళాలను పగలగొట్టి దర్జాగా చోరీలు చేస్తున్నారు. జహీరాబాద్ పట్టణానికి చుట్టూ పది కిలోమీటర్ల వరకు దొంగలు ఒకే రాత్రి హల్చల్ చేస్తున్నా రు. ఇటీవలే జరిగిన చోరీలో.. పాస్తాపూంలోని జర్నలిస్ట్ కాలనీలో మూడు ఇండ్లకు తాళాలు పగలకొట్టడం.. బీదర్ చౌరస్తాలోని వైన్ షాపు, పట్టణ నడిబొడ్డులోని కిరాణా, బట్టల దుకాణలకు సంబంధించిన షెటర్లను పగలగొట్టడం చూస్తుంటే దుండగులు పూర్తిస్థాయిలో ప్రణాళిక ప్రకారం దొంగతనాలకు పాల్పడినట్టు స్పష్టమవుతోంది. దొంగలు విసిరిన ఈ సవాల్‌ను పోలీసులు ఛేదించి.. దుండగులను ఎప్పుడు కారాగారానికి చేరుస్తారో వేచి చూడాలి.





త్వరలోనే నిందితులను పట్టుకుంటాం..



జహీరాబాద్ పట్టణంలో సిబ్బంది కొరత ఉంది. అయిన ప్పటికీ నిందితు లను పట్టుకునేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేశాం. క్రైమ్ బృందం వారు తరచుగా తనిఖీలు చేపడుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా కేంద్రంలో కూడా ఇలాంటి బృందమే దొంగతనాలకు పాల్పడింది. సిబ్బంది అందరూ వివిధ బందోబస్తులతో బిజీగా ఉంటున్నారు. పూర్తిస్థాయి సిబ్బంది రాగానే విచారణ వేగవంతం చేసి.. నిందితులను త్వరలోనే పట్టుకుంటాం.

\- రామ్మోహన్ రెడ్డి, డీఎస్పీ

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

- సెక్టార్ అధికారులు ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-సంగారెడ్డి



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై మొదటి శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సెక్టార్ అధికారులు, పిఓలకు, ఏపిఓ ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్, వీడియో సర్వెలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లకు ఎన్నికల ప్రవర్తనా నియవావళిపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఎన్నికల మార్గ దర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వివిధ బృందాలకు కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తూ.చ తప్పక పాటిస్తూ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ, ఉన్నతాధికారులకు తగిన సమాచారం అందించాలని చెప్పారు.ఎన్నికల ప్రవర్తన నియవావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో జిల్లా స్థాయి నోడల్ అధికారులను సంప్రదించాలన్నారు.ఎన్నికలు ఎన్నిసార్లు నిర్వహించిన కొత్తగా ఉంటుందని, ఎన్నికల నియమావళి ఆధారంగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. గతంలో నిర్వహించిన విధంగానే ఎటువంటి సమస్య లేకుండా ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ వలరబుల్ మ్యాపింగ్ ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో ఎన్నికల విధులు మొదలుపెట్టాలని, సెక్టార్ అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల పరిధిలోని పెద్దలతో సమావేశం నిర్వహించి ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా అమూల్యమైన ఓటును వినియోగించుకునేలా అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఎన్నికల సంఘం సూచించిన యాప్‌లు, ఆన్లైన్ విధానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియ మావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, కోడ్ అమలులోకి రాగానే నిర్వహించే విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలులో భాగంగా మద్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు మాదిరిగానే పార్లమెంటు ఎన్నికలను సైతం సమర్ధవంతంగా పూర్తి చేయుటకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి, విధులు, ఏర్పాట్లు, తదితర విష యాలపై జిల్లా స్థాయి ట్రెనర్ కృష్ణ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్‌బి) చంద్ర శేఖర్, డీఎమ్‌డెబ్ల్యూఓ దేవుజా, ఆర్డీవోలు రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు, పాండు ఎంసీసీ, తహసీల్దారులు, ఎంపీడీవోలు, అధికారులు, వ్యయ పరిశీలకులు పాల్గొన్నారు.



గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని సోలక్‌పల్లిలో గురువారం జరిగిన బాలకృష్ణ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి దుబ్బాక మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు మాధవనేని రఘునందన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన వెంట బీజేపీ సంగారెడ్డి జిల్లా జిల్లా సీనియర్ నాయకులు కే నర్సింగ్‌రావు, విజయభాస్కర్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వినోద్‌రెడ్డి, శివరాంరెడ్డి, సాయి, కొండరాజు, వికాస్ బృందం తదితరులు ఉన్నారు.

ఫైర్ సేఫ్టీపై గురుకుల విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని అల్గోల్ బాలుర మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఫైర్ సేఫ్టీపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ సేఫ్టీ అధికారి పాలెం ప్రశాంత్ మాట్లాడుతూ.. అవగాహన మరియు అప్రమత్తతతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చున్నారు. అగ్ని ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ద్వారా జరిగే అగ్ని ప్రమాదాలను నియంత్రించడానికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను ప్రదర్శన ద్వారా విద్యార్థులకు కండ్లకు కట్టినట్టు చూపించారు. అగ్ని అంటే ఏమిటి? వీటి ఎ, బి, సి, డి రకాలు.. అగ్ని ప్రమాదాలు జరుగడానికి గల కారణాలు, నివారించడానికి కావాల్సిన సూచనలు, అప్రమత్తత గురించి వివరించారు. అంతేకాకుండా తెలంగాణ అగ్నిమాపక ఎమర్జెన్సీ కాల్ నెంబర్ '101', ఇతర జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ కే.యస్. జమీల్, జే.రాములు, లీడింగ్ ఫైర్‌మెన్ శ్రీనివాస్, ఫైర్‌మెన్లు మహమ్మద్ రఫీయుద్దీన్, సిద్ధు, డ్రైవర్ పైలట్ కమ్ ఆపరేటర్ ఎ.అశోక్, కోఆర్డినేటర్లు నాగార్జున, రహీమ్ పాష, ఇబ్రాహిమ్, డిప్యూ టి వార్డెన్ సమీయుద్దీన్, స్టాఫ్ నర్స్ లు సోలొవరాన్ రాజ్, ఇమ్రాన్, పీటీ అనిల్, కాజిమ్, జూనియర్ అసిస్టెంట్లు సాగర్, ఇర్ఫాన్‌తో పాటు కళాశాల, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన ఏబీవీపీ నాయకులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-జోగిపేట



ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని.. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఒకేషనల్ కళాశాల ఆవరణలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జెఎన్టీయుహెచ్ క్యాంపస్‌లో ప్రజాస్వామ్య, శాంతియుత పద్ధతిలో ఎస్ఎఫ్ఐ మహాసభ నిర్వహిస్తున్న క్రమంలో.. అలానే విద్యార్థుల సమస్యలు తెలుకోవడానికి ఎస్ఎఫ్ఐ బృందం అక్కడికి వెళ్ళిందన్నారు. విద్యార్థులతో మాట్లాడి వస్తున్న సందర్భంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో ఏబీవీపీనాయకులు దిలీప్ మరికొంతమంది ఘర్షణకు దిగ్గారన్నారు. ఈ సందర్భంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్‌పై అసభ్య పదజాలంతో దూషిస్తూ.. 12 మంది ఏబీవీపీ నాయకులు భౌతిక దాడిచేసి గాయపరిచారన్నారు. గతకాలంగా జెఎన్టీయుహెచ్‌లో ఏబీవీపీ ఆరాచకాలకు పాల్పడుతున్నదని.. విద్యార్థుల సమస్యలు పరిష్కరం కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ పై ఓర్వలేక దాడులు చేస్తోందన్నారు. ఇలాంటి భౌతిక దాడులు పిచ్చి మతోన్మాద సంస్కృతినీ పునరవృత్తం చేస్తే దాడికి ప్రతి దాడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హరికృష్ణ, సాయికిరణ్, కృష్ణ, శ్రీకాంత్, సందీప్, రాజ్ కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ తవ్వకాల పై నిఘా

నవతెలంగాణ-సంగారెడ్డి



అక్రమ మైనింగ్ తవ్వకాలపై నిఘా ఏర్పాటు చేసినట్టు మైనింగ్, చెరువుల సంరక్షణ కమిటి కన్వీనర్/రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సంగారెడ్డి రెవెన్యు డివిజినల్ పరిధిలో అక్రమ మైనింగ్, చెరువుల సంరక్షణ కమిటి ప్రెస్‌మీట్‌ను ఆయన అధ్యక్షతన సంగారెడ్డి రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సంగారెడ్డి డివిజినల్ పరిధిలోని పటాన్చెరు మండలంలో, లక్దారం, జిన్నారం మండలంలో ఖాజీపల్లిలో మొత్తం 78 మైనింగ్ కంపెనీలు ఉన్నాయన్నారు. అందులో 5 మైనింగ్ కంపెనీలు నిబంధనలకు లోబడి పని చేయక పోవడంతో ముసివేయడం జరిగిందన్నారు. రవాణాశాఖ అధికారులు అధిక లోడ్ వెళ్ళుతున్న వాహనాలను గుర్తించి 79 వాహనాలకు గాను రూ.22.00 లక్షల జరిమానా విధించారన్నారు. ఖాజిపల్లి పరిధిలో 18 మైన్స్ క్వారీలపై వివిధ రకాల ఫిర్యాదులు అందాయని.. వాటిపై కాలుష్య నివారణ మండలి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆయా శాఖల సమన్వయంతో మొత్తం 26 పోలీసు కేసులు బుక్ చేసినట్టు చెప్పారు. నిబంధనలకు విరుధంగా మైనింగ్ కంపెనీలు నిర్వహించిన వారిపై కఠినమైన కేసులు బుక్ చేస్తావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడీ మైన్స్ మధుకుమార్ పఠాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, నీటిపారుదల శాఖాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన





నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని లక్ష్మీపతిగూడెంలో ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ దమ్మగౌని రవీందర్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా వేరువేరుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలందరూ సససమ్యమలంతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని ఆంజనేయ స్వామి భక్త బృందం గ్రామస్తులు, అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేయగా.. నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జనార్దన్, ఆంజనేయులు, జిన్నారం మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు వీరారెడ్డి, ప్రతాపరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-వట్‌పల్లి



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశాలతో మండలంలోని గౌతాపూర్-గొర్రెకల్ రోడ్డును కోటి 30 లక్షలతో, గొర్రెకల్‌లో రూ.20లక్షలతో, ఖాదీరాబాదులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రమేష్ జోషి, మండల ప్రత్యేకాధికారి రమేష్ చౌహాన్‌లు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ మేరకు గౌతాపూర్-గొర్రెకల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పుల్లయ్య, మాజీ సర్పంచులు వీరిశెట్టి వీరన్న, హేమలత అమృత రావు, మేడి కుంద మాజీ ఎంపీటీసీ శంకరప్ప, నాయకులు వీరిశెట్టి సిద్ధప్ప, పోలీస్ చంద్రశేఖర్, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.10లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని గంగ్వార్ గ్రామంలో రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. దాంతో ఆ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వివేక్, కాంగ్రెస్ నాయకులు బలరాం రెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేశం తదితరులున్నారు.

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి



నవతెలంగాణ-చేగుంట

మహిళలు అన్ని రంగాలలో రాణించి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీపీఎం ప్రకాష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన చేగుంటలోని ఐకెపీ కార్యాలయ ఆవరణలో ఏపీఎం లక్ష్మీ నర్సమ్మ ఆధ్వర్యంలో గురువారం చేగుంట, నార్సింగి మండలాల వీఓఏలకు, మండలంలోని గ్రామ సంఘాల అభివృద్ధికి, సీసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు లక్షాధికారులు కావాలన్నదే లక్ష్యమన్నారు. మహిళలు ఆదాయాలు పెంచుకొని, వ్యాపారంలో ముందుండాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించి అభివృద్ధి చెందాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో చిన్నచిన్న వ్యాపారాలు చేసి మహిళలు గ్రామాలలో అభివృద్ధి చెందాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మీనర్సమ్మ, డీపీఎం ప్రకాష్, లాలునాయక్, సీసీలు, శంకర్, సుల్తాన, స్వామి, రామస్వామితో పాటు వివిధ గ్రామాలకు చెందిన వివోఏ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో మైనంపల్లి సుడిగాలి పర్యటన



నవతెలంగాణ- చిన్న శంకరంపేట

చిన్న శంకరంపేట మండలంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పలు గ్రామాలలో గల దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గవ్వలపల్లి శివాలయంలో ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దరిపల్లి గ్రామంలో నాబిశిల సహిత (బొడ్రాయి) ఊరడమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంకాపూర్ గ్రామంలో బీరప్ప దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల భక్తులు అతిథులు గంగా నరేందర్, యాదవరావు, రాజిరెడ్డి, సిద్ధిరాంరెడ్డి, రాజశేఖర్ తదితర భక్తులు పాల్గొన్నారు.

వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా పనిచేయాలి

ఓటరు నమోదుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో 100 శాతం పోలింగ్ నమోదు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రాంగణ రాయబారులకు (క్యాంపస్ అంబాసిడర్) స్వీప్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాంగణ రాయబారులు జిల్లా ఎన్నికల అధికారిచే, కళాశాల ప్రిన్సిపాల్ సూచనల మేరకు నియమించబడతారని, ఈసీఐ నిబంధనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాంగణ రాయబారులు ఓటింగ్ నమోదు, ఈవిఎం, వివి ప్యాట్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫామ్ 6, 7, 8, 6ఎ, లలో నూతన ఓటరుగా నమోదు, మార్పులు చేర్పులు, పుట్టిన తేది, ఫోటో, అడ్రెస్స్, ఆధార్ లింక్‌లను నమోదు చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ముఖ్యమని తెలిపారు. 18 ఏళ్ల నిండి ఇంకా ఓటరుగా నమోదు కానివారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రాంగణ రాయబారులు ఓటరు నమోదు, ఓటింగ్ శాతం పెంపు కోసం వారి కళాశాలలో రంగోలి, ఉపన్యాస, డాన్స్, నాటకలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకున్న వారు కచ్చితంగా పోలింగ్‌లో ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఓటరు హెల్ప్ లైన్ ఆప్, ఓటరు పోర్టల్ వంటి ఆన్లైన్ పద్ధతుల పై అవగాహన ఉండాలన్నారు. ప్రాంగణ రాయబారులు మాక్ పోలింగ్ నిర్వహణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ప్రాంగణ రాయబారులకు ఓటరు నమోదుపై 50 నిమిషాల పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటరు నమోదు, పోలింగ్ శాతం పెరుగుతుందని తెలియజేశారు. అనంతరం ప్రాంగణ రాయబారులకు ఈవిఎం డెమో చూపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డిడబ్ల్యుఓ బ్రహ్మాజీ, కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

ట్రాన్స్‌కో ఎస్ఈ జానకిరాములు



నవతెలంగాణ-మెదక్

వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జానకిరాములు ఆదేశించారు. గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు జిల్లా కార్యాలయంలో విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ రైతులు, వ్యాపారులు, వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్తును సంపూర్ణంగా అందించేందుకు డిస్కం సిద్ధంగా ఉందన్నారు. రైతులకు గతం కంటే మెరుగ్గా మరిన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. డిమాండ్‌కు తగినంతగా విద్యుత్ సరఫరా చేసే సామర్థ్యం ఉన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. విద్యుత్ లైన్లలో సమస్యలపై దృష్టి సారించాలన్నారు. విద్యుత్ వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వ్యవసాయం, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండి, నిత్యం విద్యుత్ సరఫరాను పర్యవేక్షించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఈ కృష్ణారావు, ఏడీఈ మోహన్ బాబు, ఏఈ జావేద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం



నవతెలంగాణ-వెల్దుర్తి

గతంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రభుత్వం బదిలీ చేసి నిజాంపేట్ మండలానికి బదిలీ అయిన ఎంపీడీవో జగదీశ్వరా చారి తిరిగి వెల్దుర్తి ఎంపీడీవోగా విధులు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం ఎంపీడీవో జగదీశ్వరా చారిని ఎంపీపీ స్వరూప, కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, తలారి మల్లేష్, జగ్గా శంకర గౌడ్ ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. గతంలో అధికారులకు ప్రజాప్రతినిధులకు అనునిత్యం చేదోడు వాదోడుగా ఉంటూ గ్రామాల అభివృద్ధి, ఎప్పటికప్పుడు నర్సరీలను పర్యవేక్షణ చేశారని గుర్తు చేశారు. గ్రామాలను పరిశుభ్రతంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఎంపీడీవో జగదీశ్వరాచారి మాట్లాడుతూ గతంలో ప్రజాప్రతినిధులు తోటి అధికారులు విధి నిర్వహణలో ఎంతో ప్రోత్సహించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ



నవతెలంగాణ -చేగుంట

చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన తలారి నల్ల పోచయ్య కుమారుడు తలారి లక్ష్మణ్ వివాహ వేడుకలు ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, డైరెక్టర్ ఐత రఘురాములు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చింతల సిద్ధరాములు, శంకర్, లింగం, చంద్రం, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన బాబా ఆలయ మహోత్సవ వేడుకలు



నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండలం కర్నాల్పల్లి శ్రీషిరిడీ సాయిబాబా దేవాలయంలో ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమైయ్యాయి. ఆలయ కమిటి, గ్రామస్థుల ఆధ్వర్యంలో గురువారం గణపతి పూజ, యాగశాల ప్రవేశం, శివపార్వతుల కల్యాణం, హెూమం, స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు పలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు అంబటి అంజనేయులు, చైర్మన్ బచ్చు రమేష్ గుప్త, కేఆర్ మధుసూదన్ రెడ్డి, కమిటి సభ్యులు యెర్వ బాల్‌రెడ్డి, కాడిగిద్ద యాదిరెడ్డి, తుమ్మ యాదగిరి, ఇబ్రహీంపూర్ సొసైటి చైర్మన్ వంటరి కొండల్ రెడ్డి, రాంరెడ్డి, ఇమ్మడి లక్ష్మన్, గోపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కొత్త సంతోష్, ప్రభాకర్రెడ్డి, నగేష్, భూపతి, కిష్టరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన



నవతెలంగాణ-నార్సింగి

పల్స్ పోలియో కార్యక్రమంపై మండల వైద్యారోగ్య అధికారి డాక్టర్ వై. రవి కుమార్ అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి చిందం సబిత రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి కుమార్, సబితలు మాట్లాడుతూ పిల్లల సంరక్షణ ధ్యేయంగా మార్చి 3 నుంచి మూడు రోజుల పాటు జరిగే పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. 15 బృందాలు మండల వ్యాప్తంగా పాల్గొంటున్నాయని, దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు ప్రతి ఒక్కరికీ రెండు చుక్కల పోలియో మందు వేసి, పోలియో రహిత దేశాన్ని చేయడంలో అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమం తొలి రోజు అయిన మార్చి 3 న దాదాపు 90 శాతం శిశువులకు మందు వేసేలా కృషి చేయాలని, మిగతా వారికి రెండు రోజులలో పూర్తి చేయాలని, ఏ ఒక్క శిశువు మిగిలి పోకూడదని సూచించారు. ప్రజలలో పల్స్ పోలియో కార్యక్రమం తేదీల కొరకు అన్ని గ్రామాలలో చాటింపు వేయాలని చెప్పారు. ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణం కొరకు పల్స్ పోలియో కార్యక్రమం వెన్నుముక లాంటిదన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యత గా తీసుకుని తమ ఇంటిలో, చుట్టు పక్కల ఇళ్లల్లో ఉన్న శిశువులకు పోలియో చుక్కల కేంద్రాలకు వెళ్లి పోలియో మందు తీసుకునేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. పల్స్ పోలియో కార్యక్రమంలో నార్సింగి మండలాన్ని తొలి స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ కరీం, ఎంపిపి నరేష్, ఎంపీటీసీ సత్యనారాయణ, ప్రాథమిక ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కోట్లు వెచ్చించారు.. వృధాగా వదిలేశారు

- నిర్మించిన ఆటస్థలాలు పాడవుతున్నా అధికారులకు పట్టడంలేదా
- కోట్ల రూపాయలతో 349 ఎకరాల్లో ఏర్పాటు
- ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన పార్కులు
- పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ప్రారంభం కానీ పార్కులు



నవతెలంగాణ-మనోహరాబాద్

జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణీకులు ప్రజలకు ఆహ్లాదంతో పాటు మంచి ఆక్సిజన్ పంచడమే లక్ష్యంగా నాటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆక్సిజన్ పార్కులను ఏర్పాటు చేసింది. నగరంలో పూర్తి స్థాయి కాలుష్యంతో సతమతమవుతున్న ప్రజలకు హైదరాబాద్ శివారు ప్రాంతాలలో మంచి ఆక్సిజన్ అందించే లక్ష్యంతో ఆక్సిజన్ పార్కులను నిర్మించింది. పనులు పూర్తై సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభాలకు నోచుకోవడంలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జంగల్ బచావో....జంగల్ బడావో ..... నినాదంతో ఆక్సిజన్ పార్కుల ఏర్పాటుతో పాటు అటవీ ప్రాంతాన్ని పెంచేందుకు కార్యాచరణ చేపట్టింది. వాతావరణంలో పెరుగుతున్న వాయు కాలుష్యంతో ప్రజలు మంచి ప్రాణవాయువునిచ్చే ఆక్సిజన్‌ను పొందాలనే లక్ష్యంతో మండలంలోని దండుపల్లి, పర్కిబండ ఫారెస్టు ప్రాంతాల్లో మంచి అహ్లాదకరమైన అర్బన్ ఆక్సిజన్ పార్కులను హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఏర్పాటును చేపట్టింది. గత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గమైన మనోహరాబాద్ మండలంలోనే రెండు ఆక్సిజన్ పార్కుల ఏర్పాటు చేపట్టి వాటి నిర్మాణం కోసం హెచ్ఎండీఏ శాఖకు అప్పగించారు. దాంతో హెచ్ఎండీఏ శాఖ దండుపల్లిలో 129 హెక్టార్‌లలో, పర్కిబండ ప్రాంతంలో 220 హెక్టార్‌లలో ఆక్సిజన్ పార్కులను ఏర్పాటు చేసింది. గత బీఆర్ఎస్ పాలనలో ఉన్న సమయంలో నిర్మాణం చేపట్టినప్పటికి చేపట్టిన పనులు పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభించకపోవడంతో అవి తిరిగి అటవిని తలపిస్తున్నాయి. దానికి తోడు హెచ్ఎండీఏ అధికారులు వాటి నిర్వాహణ కోసం వాచ్‌మెన్‌లనుకానీ శుభ్రం చేయడానికి స్వీపర్‌లను కానీ నియమించకపోవడంతో అవి నిర్వహణలేక పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నాయి. అర్బన్ ఆక్సిజన్ పార్కులను ప్రారంభించకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం పూర్తిగా నీరుగారిపోతుంది. జాతీయ రహదారికి పక్కనే ఉండడంతో ప్రజలకు పూర్తి స్థాయిలో ఆహ్లాదాన్ని పంచేందుకు వీలుకలుగుతుంది. ఆక్సిజన్ పార్కుల ఏర్పాటు కోసం ప్రత్యేకంగా శిల్పులను తీసుకువచ్చి పురాతన కట్టడాలను తలపించే విధంగా అత్యంత సుందరంగా నిర్మాణాలు చేపట్టారు. పార్కులో వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆట వస్తువులు ఏర్పాటు, వివిధ భంగిమల్లో రాతి, కట్టే తుంగలతో కుర్చీలు, బల్లలు లాంటి సుందరమైన అహ్లాదమైన వాతావరణం కలిగించే విధంగా తయారు చేశారు, కానీ పార్కులో ఇంకా వాకింగ్ ట్రాక్, కొన్ని ఆట పరికరాల ఏర్పాటు, పిచ్చి మొక్కలను తొలగించక పోవడంతో పాటు పనులను అసంపూర్తిగానే చేపట్టారు. హెచ్ఎండీఏ అధికారులు, అటవీ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ఇప్పటికైనా జిల్లా మంత్రి దామోదరరాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లి పనులను పూర్తి స్థాయిలో పూర్తి చేసి ప్రారంభించడానికి ఏర్పాట్లను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్సిజన్ పార్కులకు వచ్చే ప్రజల నుంచి రుసుము వసూలు చేస్తారు. దాంతో అటు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. కాగా ఆక్సిజన్ పార్కులకు ప్రజలను అనుమతించాలంటూ జిల్లా ఫారెస్టు అధికారి నుంచి ఆదేశాలు జారీ అయినట్టు తెలిసింది. కానీ ఆక్సిజన్ పార్కులను ప్రారంభించకుండా ప్రజలను అనుమతించలేమంటూ అటవీ శాఖ అధికారులు ముందుకు రావడంలేదు ఒక వేళ ప్రజలను అనుమతిస్తే ప్రారంభించకుండా ఎలా అనుమతించారంటూ నాయకుల నుంచి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుందనే వెనకాడుతున్నట్టు తెలిసింది.అందుకుగాను అధికారులు వెంటనే స్పందించి మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రారంభాలకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

ఆడపిల్లలు చదువుకునేలా ప్రోత్సహించాలి

- బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి
- ఆడపిల్లల కోసం 1098 టోల్ ఫ్రీ నంబర్
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

ఆడపిల్లలను చదువుకునేలా ప్రోత్సహించి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగనివ్వాలని కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హల్లో భేటీ పడావో భేటీ బచావో కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలపై వివక్ష జాఢ్యాన్ని రూపు మాపాలంటే వ్యవస్థలో మార్పు రావాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని కోరారు. ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వలన సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆడ పిల్లలు వివక్షకు గురవుతున్నారన్నారు. ఈ జాఢ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలన్నారు. అమ్మాయిలు ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని, బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థి, విద్యార్థినీలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. తోటి వారు సమస్యల్లో ఉన్నప్పుడు ధైర్యంగా ఎదుర్కొనేందుకు తోడ్పాటు అందించాలని సూచించారు. తల్లితండ్రులు, టీచర్లు స్నేహభావంతో ఉన్నప్పుడు సమాజంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలను వారితో ధైర్యంగా చెప్పుకోగలుగుతారని తెలిపారు. అధికారులు, ఎన్జీఓలు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలన్నారు. అమ్మాయిలను గర్భస్థ శిశువు నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. అనంతరం బాలికలు సమాజానికి మణిహారం, బాలికలకు రక్షణ కల్పిద్దాం, వారి బంగారు భవితకు పునాది వేద్దాం, స్వేచ్ఛాయుతమైన వాతావరణం, పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదాం.. బాలికలను బ్రతకనిద్దాం, చదవనిద్దాం, 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేద్దాం, మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దామని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఆ తరువాత బేటీ బచావో బేటీ పఢావో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా విద్య శాఖ అధికారి రాధాకిషన్, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మాజీ, మెప్మా పిడి ఇందిరా, సూపర్ వైజర్స్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్లు, వివిధ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్ సెంటర్, డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో స్టేట్ వెల్ఫేర్ పాలసీస్ అండ్ సస్టేనెబుల్ డెవలప్మెంట్ గోల్స్ అంశంపై జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ జాతీయ సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ కే రాజాగౌడ్ వ్యవహరించనున్నారని తెలిపారు. ఈ సదస్సును దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన పరిశోధకులు పత్ర సమర్పణ చేయనున్నారని అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజా గౌడ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక మొదలైన రాష్ట్రాల నుంచి ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు పత్ర సమర్పణ చేయనున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కూడా పత్ర సమర్పణ చేయనున్నారని వివరించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కళాశాల విద్యాశాఖ కమిషనర్ బుర్రా వెంకటేశం రానున్నారని తెలిపారు. ఆత్మీయ అతిథిగా హైదరాబాదులోని ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ సుధాకర్ రెడ్డి, ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి కీలక ఉపన్యాసం చేయనున్నారని తెలిపారు. గౌరవ అతిథిగా ఆర్‌టిఐ కమిషనర్ కే.దిలీప్ రెడ్డి కూడా రానున్నారని ఆయన తెలిపారు. విద్యా విధానంలో పరిశోధన రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ పరిశోధనల పట్ల విద్యార్థులలో జిజ్ఞాస కలిగించి ఆయా రంగాలలో వాళ్లని ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం పరిశోధనలు కేవలం పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత పరిశోధనలు చేసే వీలు ఉండేదని, అయితే పరిశోధనల పట్ల విద్యార్థులకు డిగ్రీ నుంచే ప్రోత్సహిస్తే వాళ్లలో ఉండే సృజనాత్మకత వెలికి తీసే అవకాశం ఉంటుందని తెలిపారు. అందుకని డిగ్రీ స్థాయిలో విద్యార్థి బృంద పరిశోధనను ప్రవేశపెట్టి వారి ఆలోచనలను పరిశోధనా రంగం వైపు తీసుకెళ్లనున్నామని తెలిపారు. కన్వీనర్ డా. రాజగౌడ్ మాట్లాడుతూ మన మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొట్టమొదటిసారి పొలిటికల్ సైన్స్ విభాగం నుంచి జాతీయస్థాయిలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ఎంతోమంది పరిశోధకులు పత్ర సమర్పణ ఫోన్ ద్వారా తనకు తెలిపినట్టు చెప్పారు. ఇలా వివిధ రాష్ట్రాల నుంచి కూడా మేధావులు రావడం, కొత్త కొత్త పరిశోధనలను ఆవిష్కరించే సమావేశానికి కన్వీనర్‌గా తాను ఉండడం గర్వంగా భావిస్తున్నానన్నారు. ఇప్పటికీ ఈ సదస్సుకు 200 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నట్టు తెలిపారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్లైన్లో కూడా పత్ర సమర్పణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమన్వయకర్త తెలిపారు. రిసెర్చ్ సెల్ సమన్వయకర్త డా.వామనమూర్తి మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులలో చాలామంది పరిశోధనా రంగంలో కృషి చేస్తున్నట్టు తెలిపారు. కళాశాలలో ఇప్పటికీ 16 మంది వివిధ విశ్వవిద్యాలయాల నుంచి పీహెచ్డీలు పూర్తి చేశారు. జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణలు చేశారని, మరి కొంతమంది అధ్యాపకులు వివిధ విశ్వవిద్యాలయాలలో చేస్తున్నట్టు తెలిపారు. పరిశోధనాత్మక విద్యా విధానం వలన నూతన ఆవిష్కరణలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అధ్యాపకులతో పాటు విద్యార్థులను కూడా పరిశోధనా రంగం వైపు ఈ రీసెర్చ్ సెల్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సదస్సులో సమర్పించే పత్రాలలో నూతన కోణాలను ఆవిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు.

మెదక్‌కు మంచిరోజులొచ్చాయ్

- నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్ కృషి
- ఏడుపాయల్లో పక్కా షెడ్‌కు ఏర్పాట్లు
- మున్సిపల్ దుకాణాల వేలంతో భారీ ఆదాయం
- చౌరస్తాల సుందీరకరణ హర్షనీయం
- కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది జీవన్ రావ్



నవతెలంగాణ-మెదక్

అభివృద్ధిలో వెనుకబాటుతనానికి గురైన మెదక్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రోహిత్ విజయంతో మంచి రోజులొచ్చాయని కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది జీవన్ రావ్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన మెదక్ ప్రాంతానికి వైద్యం చేయడానికి ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ వచ్చినట్లు ఉందన్నారు. గతంలో అభివృద్ధి అంటే నాలుగు గోడల మధ్య చర్చించుకొని కోట్లు గడించారని, కానీ ప్రస్తుతం అభివృద్ధి అంటే నలుగురితో బహిరంగంగా చర్చించి ఏం చేస్తారో చెప్పి చేస్తున్నారన్నారు. గత పాలకులు పదవుల కోసం పెదవులు మూసుకోని కోట్లు గడిస్తే.. ప్రస్తుత ఎమ్మెల్యే డా. రోహిత్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్ శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ దుకాణాల వేలం పారదర్శకంగా నిర్వహించి మెదక్ పట్టణాభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. బహిరంగ వేలంతో వచ్చిన ఆదాయంతో మెదక్ ఆర్థికంగా ముందంజలో నిలువనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మెదక్ పట్టణంలోని మూడు చౌరస్తాల సందరీకరణ చర్యలను వేగవంతం చేయడం హర్షనీయమన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరజిల్లుతున్న ఏడుపాయల దేవస్థానం ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం పక్కా షెడ్‌ల నిర్మాణానికి ఎమ్మెల్యే నిర్ణయం తీసుకోవడం ప్రజాపాలనలో జరుగుతున్న అభివృద్ధికి నిదర్శనమని తెలిపారు. గత పాలకుల మాదిరిగా అభివృద్ధిని కాగితాలకే పరిమితం చేయకుండా ఎమ్మెల్యే రోహిత్ మాటల్లో కాకుండా చేతల్లో పనులు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో మెదక్ నియోజకవర్గంలో మరో 20 ఏళ్లు సేవకుడిగా సేవలందిస్తారని ఆకాంక్షించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎంఎస్ఎస్ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ఉచితంగా బోర్లు వేయించి మంచినీటి సౌకర్యం కల్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్‌లు దొంతి లక్ష్మి, ముత్యం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్‌లు బట్టి సులోచన, గోదల జ్యోతి క్రిష్ణ, హరిత, మన్సూర్, గాడి రమేశ్, సలీం, అశోక్, రవి, దేవులా, పోచేందర్ లు పాల్గొన్నారు.

హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోండి

నవ తెలంగాణ-సిద్దిపేట : సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ 2వ స్థాయి స్ర్కీనింగ్ టెస్ట్ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎస్సీ గురుకుల పాఠశాలల ప్రాంతీయ సమన్వ యాధికారి కె.నిర్మల విద్యార్థులకు సూచించారు. గురువారం మాట్లాడుతూ ఈ నెల 25న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే సీఓ ఈసెట్ 2వ స్థాయి స్ర్కీనింగ్ టెస్ట్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-మనోహరాబాద్

విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కాళ్ళకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి తెలిపారు. ఇందులో డీఈవోగా సంతోష్ మహదేవ్, డిప్యూటీ డీఈవోగా యశస్విని, ఎంఈవోగా మనీష, ప్రధానోపాధ్యాయులుగా రాజు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా మంజునాథ్, నోడల్ ఆఫీసర్‌గా భాను ప్రసాద్, ఎంపీడీవోగా మహాలక్ష్మి, తహశీల్దార్‌గా ఆదిత్యలు వ్యవహరించినట్టు తెలిపారు. స్వయం పాలనలో పాల్గొన్న ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు విద్యా బోధనలో మెలకువలను నేర్చుకున్నారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థినీలకు పాఠాలు బోధించారు. అయితే డిఈఓగా చైతన్య ఉపాధ్యాయులుగా దుర్గ భవాని, సిద్దార్థ, జితేందర్, భవ్య, నవ్య అభినయశ్రీ, అక్షిత భావ్య, శ్రీ మనశ్విని, అలీనా, మీనాజ్, జైనాజ్, వ్యవహరించి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలు, ఉపాధ్యాయులు వాణిశ్రీ, మోహన్, ఇంతియాజ్, అలీ, ఖాన్‌లు ఉన్నారు.



కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణు-చిన్న శంకరంపేట

మండలంలోని వివిధ గ్రామాలలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సభలో 72 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను. రూ.1,00,116 విలువ గల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి, తహశీల్దార్ మన్నన్, ఉప తహశీల్దార్ మహేందర్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, చందంపేట ఎంపీటీసీ శివకుమార్, నాగరాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
శుక్రవారం | 23 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

ఉచిత యోగా శిక్షణ



నవతెలంగాణ- గజ్వేల్

శ్రీ సత్య సాయి ధ్యానమండలి ఆధ్వర్యంలో ఉచిత అంతర్ముఖ యోగా శిక్షణ, ఉచిత మహిళా వ్యక్తిత్వ వికాస యోగ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రజ్ఞాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగ మధునాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన ప్రజ్ఞాపూర్‌లో మాట్లాడుతూ శ్రీ బిక్షమయ్య గురూజీ పర్యవేక్షణలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వీడియోల ద్వారా అందరికీ సులభంగా బోధిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రెండవ రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. జగదేపూర్‌లోని ఎస్‌వి ఫంక్షన్‌హాల్లో ఈ నెల 23 నుంచి 26 వరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లోని అయ్యప్ప మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. 28న కుకునూరుపల్లిలోని భగవాన్ సత్య సాయి మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల, ధర్మారం, సలాక్ పూర్, గ్రామాలలో నర్సరీలను ఎంపీడీవో రామ్మోహన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి తగు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు.



అన్వేష్ రెడ్డికి కార్పొరేషన్ పదవి ఇవ్వాలి

సింగం రాజు యాదవ్
నవతెలంగాణ-ములుగు



తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెట్ అన్వేష్ రెడ్డికి రాష్ట్ర కార్పొరేషన్ పదవుల్లో చైర్మెన్ పదవి ఇవ్వాలని కిసాన్ కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షుడు సింగం రాజు యాదవ్ డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసి, రైతుల పక్షాన పోరాటాలు చేస్తూ ధర్నాలు రాస్తారోకోలు చేసి లాఠీ దెబ్బలు తిని, జైలుకు వెళ్లారన్నారు. బస్సు యాత్రలు పాదయాత్రలు ఎన్నో పోరాటాలు రైతుల పక్షాన రైతు సదస్సులు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కొరకు ఎంతో శ్రమించి కష్టపడిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డికి కార్పొరేషన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

నవతెలంగాణ-మర్కుక్



సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ఆరు నెలల్లో ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీని రెట్టింపు చేశామని, ఇకపై ప్రతి పేదవాడికి రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందుతుందన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన కుంచ రాజమ్మ, క్యాన్సర్‌తో బాధపడి మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బెక్కల్ తాజా మాజీ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్ గురువారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, రూ.3000 ఆర్థిక సాయం 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చోప్పరి లక్ష్మయ్య, బద్దుల వెంకటాద్రి, రావుల శ్రీనివాస్ గౌడ్, ఆరె ఉప్పలి, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన చంద్రయ్య (59) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. గురువారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు .పరామర్శించిన వారిలో కర్రోల్ల నర్సింలు, మల్లేశం, కృష్ణ, నర్సయ్య కుమార్, బాబు, రాజు, తదితరులున్నారు.

పోతారెడ్డిపేటలో ఉచిత వైద్య శిబిరం



నవ తెలంగాణ-దుబ్బాక

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేటలో గురువారం ఆర్‌వీఎం ఆసుపత్రి, లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారని మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రవి చారి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆర్ వీఎం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, సిద్దిపేట లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గుర్రాల మాధవి యాదగిరి పలువురున్నారు.

ప్రజలకు అన్ని గ్యారెంటీలను అమలు చేస్తాం

నవ తెలంగాణ- గజ్వేల్



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. గురువారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలను ప్రజల దగ్గరకు తీసుకుపోవడానికి కృషి చేస్తున్నామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు బలోపేతమవుతుందన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో పార్టీ సీనియర్లు, పార్టీ వీడిన వారు తిరిగి వస్తున్నారన్నారన్నారు.

వనంలో నుండి జనంలోకి వచ్చిన సమ్మక్క



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క, సారలమ్మ జాతరలో భాగంగా గురువారం సమ్మక్క వనంలో నుండి జనంలోకి వచ్చింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొండూరి శ్రీనివాస్,ఆధ్వర్యంలో కోయ పూజారులు సమ్మక్కను డప్పు చప్పులతో మంగళ వాయిద్యాలతో గద్దెపైకి తీసుకువచ్చారు. అనంతరం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు అందాలి

జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యజిత్
నవ తెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యజిత్ బ్యాంక్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో బ్యాంక్ ఇతర శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక, మత్స్యపరిశ్రమ కింద కిసాన్ క్రెడిట్ కార్డులు బ్యాంకుల ద్వారా మంజూరు చేయబడతాయని తెలిపారు. నాబార్డ్‌లో అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం ఉందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ 6% వడ్డీ రేటుతో సెక్యూరిటీ లేకుండా రూ.2 కోట్ల రుణం లభిస్తుందన్నారు. ఎస్.హెచ్.జి .లక్ష్యాలను ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని, అన్ని బ్యాంకులు అదనపు లక్ష్యాన్ని పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న (పీఎంఎఫ్ఎంఈ) దరఖాస్తులను పూర్తి చేయాలని సూచించారు. ఆర్ఎస్ఇటిఐ శిక్షణలు, విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర పనితీరు బ్రాంచ్ మేనేజర్లు చేసిన ఉత్తమ కృషికి (ఐడిఎం) ప్రశంసించారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, విశ్వకర్మ విషయాలను పంచుకున్నారు. సమావేశంలో డైరెక్టర్. డి.ఆర్.డి.ఓ (పిడి) మెప్మా (డి వి హెచ్ ఓ) డీఎఫ్ఓ



అధికారులు రేష్ చీఫ్ నిర్వాహకుడు, యుబిఐ అధికారులు, అన్ని శాఖల మేనేజర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

2024-25 మున్సిపల్ బడ్జెట్ రూ 18.06 కోట్లు
ఆరుగురు సభ్యులు సమావేశానికి హాజరు
జిల్లా ఉన్నంత అధికారుల ఆదేశంతో బడ్జెట్‌కు మోక్షం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వార్షిక బడ్జెట్ రూ 18 .06 కోట్లు ప్రతిపాదించి ఆమోదించారు. మొదటి రోజు వార్షిక బడ్జెట్ సమావేశాన్ని బుధవారం ప్రవేశపెట్టినప్పటికీ ఆరుగురు సభ్యులు రావడంతో బడ్జెట్ ఆమోదాన్ని వాయిదా వేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం 20 మంది సభ్యులు ఉండగా ఆరుగురు మాత్రమే హాజరు కావడంతో ఉన్నతాధికారులు వాయిదా వేశారు. రెండవ రోజు గురువారం గంటల 11.30లకు తిరిగి మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అధ్యక్షతన కమిషనర్ గోల్కొండ నరసయ్య సభకు హాజరైన వైస్ చైర్మన్ జకీర్‌తో పాటు కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, గోపాల్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య, రహీముద్దీన్ హాజరయ్యారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు 2024-25 బడ్జెట్లు ప్రవేశపెడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. బడ్జెట్ ప్రవేశ పెట్టడంతో హాజరైన కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. బడ్జెట్ రూ 18 కోట్ల ఆరు లక్షల రూపాయలు కాగా ఇందులో రూ 13 కోట్ల 44 లక్షల వరకు ఇంటి పన్నులు, నల్లాల బిల్లులు ఇతర వాటితో ఆదాయం వస్తుందని తెలిపారు. వివిధ గ్రాంట్ల ద్వారా రూ 4 కోట్ల 62 లక్షలు వస్తాయని వారు అంచనా వేశారు. గ్రీన్ ప్లాంట్ కింద రూ 1 కోటి 73 లక్షలు వస్తాయని వారు చెప్పారు. అదేవిధంగా అదే ఆదాయం 65 లక్షల వరకు వస్తున్నాయని వారు తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు 64 లక్షల రూపాయలు వెచ్చించినట్లు వారు తెలిపారు. ప్రజా ఆరోగ్యం పారిశుద్ధ విభాగం రసీదులు రూ 29



లక్షల వరకు ఉంటుందన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం నుంచి రూ 4 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం మిగులు బడ్జెట్. రూ 27 లక్షల 61 వేలు ఉందని వారు తెలిపారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు.

విద్యార్థులకు జీవశాస్త్ర ప్రతిభాన్వేషణ పరీక్ష

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండలం తెలంగాణ బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల పరిధిలో వివిధ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జీవశాస్త్రం ప్రతిభాన్వేషణ పరీక్షను బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షలో ఇంగ్లీష్ మీడియం (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగుల్)కు చెందిన ముగ్గురు విద్యార్థులు హైమ, స్పందన, అనూషలు ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. తెలుగు మీడియంలో జెడ్ పి హెచ్ ఎస్ తీగుల్ కు చెందిన కళ్యాణి ప్రథమ స్థానంలో, జడ్పీహెచ్ఎస్ ఇటిక్యాలకు చెందిన పూజ శ్రావణి నవ్యలు ద్వితీయ స్థానంలో నిలిచారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాల జగదేవపూర్‌కు చెందిన భార్గవికి లభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నోడల్ ఆఫీసర్ మాధవ రెడ్డి, స్థానిక గజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస స్వామి మాట్లాడుతూ పిల్లలలో పోటీతత్వం పెంచడానికి శాస్త్రీయ దృక్పథం పెంచడానికి ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయన్నారు. టిబిఎస్ ఎఫ్ జిల్లా బాధ్యులు ప్రవీణ్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి సమయాన్ని సద్వినియోగం చేసుకొని సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు సుస్మిత, భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు శివుడు అశోక్ రమేష్ సుశాంత్ రామకృష్ణ వెంకటయ్య రామచంద్రలు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో తలెత్తిన వివాదం

నవ తెలంగాణ- కొండపాక



మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా జరిగిన విషయంలో అధికారుల నిర్లక్ష్యంతో వివాదం తలెత్తింది. గ్రామానికి చెందిన 1061 సర్వే నెంబర్లు 130 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అది పూర్తిగా సర్వే చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గ్రామ అవసరాలకు కేటాయించాలని గ్రామస్తులు ఎంపీటీసీ యాదగిరి ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేశారు. అయినా పట్టించుకోకపోవడంతో ప్రజా భవన్‌లో ప్రజలు పిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామంలో వివాదం తలెత్తింది. తమకు గతంలో భూమి కేటాయించారని కొంతమంది గురువారం అక్కడికి చేరుకోవడంతో గ్రామస్తులకు వారికి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఇరు వర్గాల వారు గొడవకు దిగారు. వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేకుంటే గ్రామంలో వివాదాలు పెరుగుతాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో కుంకుమార్చన

నవ తెలంగాణ- గజ్వేల్



మున్సిపాలిటీ పరిధిలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పంచమ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉదయం అమ్మవారికి లలిత సహస్ర నామాలతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. గజ్వేల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షులు లింగం గారి రాజా గౌడ్, .పంజాల గణేష్ గౌడ్, రాజశేఖర్ శర్మ పంతులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గజ్వేల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తుమన్నారు. గజ్వేల్ పట్టణంలో గౌడ సంఘం ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలను దగ్గరుండి పర్యవేక్షించి భక్తులకు ఏ రకమైన ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలను చేశారు. దేశపతి రాజశేఖర శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా పూజారి రాజశేఖర్ శర్మ, గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో జంగం శ్రీనివాస్ గౌడ్, . పంజాల రాజ్ గౌడ్, సంగీతం అశోక్ గౌడ్, పంజాల రాజమల్లయ్య గౌడ్, జంగం మల్ల గౌడ్, జంగం ప్రవీణ్ గౌడ్, అంకుర్రి భూమా గౌడ్, జంగం బాలేష్ గౌడ్, గుర్రం దేవ గౌడ్ జంగం రమేష్ గౌడ్, రాజు గౌడ్, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ గౌడ్.వెంకట్ గౌడ్, బలరాం గౌడ్, నార్ర తిరుపతి గౌడ్, గణేష్ గౌడ్, బి స్వామి గౌడ్, . బబ్బురి స్వామి గౌడ్, .నక్క రాములు గౌడ్, రేగొండ గౌడ్, పి రాజ్ గౌడ్, ఉపేందర్ గౌడ్ పాల్గొన్నారు.

పట్టణ ప్రగతికి నిధులు మంజూరు చేయాలి

మిగిలిపోయిన అండర్ డ్రైనేజీ పనులకు నిధులు ఇవ్వాలి
అన్ని వార్డుల్లో మిగిలిన సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయాలి
కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలకవర్గం విజ్ఞప్తి
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణానికి పట్టణ ప్రగతి కింద నిధులు మంజూరు చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్ అన్నారు. గురువారం మున్సిపల్ సమావేశం అనంతరం చైర్మన్ చాంబర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ద్వారా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కొంత అభివృద్ధి చెందిందన్నారు. మిగిలిన అభివృద్ధి పనులకు కొత్త ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులను పూర్తి చేయాలని వారు కోరారు. పట్టణ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గజ్వేల్ పట్టణంలో సిసి రోడ్లు, మిగిలిపోయిన రేడియల్ రోడ్లు పూర్తి చేయాలని వారు కోరారు. గజ్వేల్ పట్టణంలో అండర్ డ్రైనేజీ పనులు ఇంకా చాలా వరకు మిగిలి ఉన్నాయని నిధులు మంజూరు చేసి అండర్ డ్రైనేజీ పూర్తి చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం రూ 100 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసి అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిందని మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాల్లో పనులు పెండింగ్లో ఉన్నాయని వారు గుర్తు చేశారు. ఇంద్ర పార్క్ కోట మైసమ్మ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని వారు కోరారు. సుందరీకరణ పనులను పూర్తి చేయాలన్నారు. అన్ని వార్డులకు సమానంగా నిధులు ఇచ్చామని వారు చెప్పారు. ప్రాధాన్య క్రమంలో నిధులు మంజూరు చేసి పనులు చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వం అభివృద్ధి విషయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కావాల్సిన నిధులు మంజూరు చేశారని వారు గుర్తు చేశారు. అభివృద్ధికి ప్రజలు ఎంతో సహకరిస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేసే బాధ్యత కొత్త ప్రభుత్వం తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి
కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొప్పదండి చంద్రశేఖర్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, సంక్షేమ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోప్పదండి చంద్రశేఖర్ అన్నారు. గురువారం నారాయణరావుపేట మండలంలోని జక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సొప్పదండి చంద్రశేఖర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులు నక్క కాంతయ్య, అధ్యక్షులు బోయిని బాలయ్య, కార్యనిర్వహ అధ్యక్షులు సారుగు హరికృష్ణ, ఉపాధ్యక్షులు మాట్ల రాజు, ప్రధాన కార్యదర్శి మోసర్ల భూపతి రెడ్డి, కార్యదర్శులుగా జక్కుల బుచ్చెయ్య, దాకం కనకయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తలకు, నాయకునికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. జక్కాపూర్ గ్రామంలో ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ బలంగా ఐక్యమత్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రాజేశం గౌడ్, సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్, సీనియర్ నాయకులు కనకయ్య, తీగల భాస్కర్, పల్లె పర్శరాములు, నిరుగొండ దేవయ్య,కయ్యాల అంజయ్య, గుండెల్లి వేణు, పల్లె ప్రశాంత్, జక్కుల కనకయ్యా, ఎండి షాదుల్, రఫీ, రామచంద్రము పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి భరత్
నవ తెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తాడురి భరత్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని తహసిల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల మండల పరిధిలోని గ్రామాల విద్యార్థులు పట్టణాలకు వెళ్లి చదువుకోలేక నానా ఇబ్బంది పడుతున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేసి జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు, ఉద్యమాలు నిర్వహించినా పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. వచ్చే నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని విద్యార్థులను ఏకం చేసి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తాడూరి ప్రకాష్, పాకనాటి నవీన్, కిరణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

కుకునూరుపల్లి పీహెచ్‌సీని సందర్శించిన ఒడిస్సా వైద్య బృందం

నవ తెలంగాణ- కొండపాక



కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఒడిస్సా వైద్య బృందం గురువారం సందర్శించింది. రాష్ట్రంలో అమలవుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం నిర్వహణ, సిబ్బంది అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఓపి సేవలు చిన్న పిల్లలకు టీకాలు, డెలివరీలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఎమర్జెన్సీ కేసుల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ రీసర్చ్ అసోసియేట్ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో పలు విషయాలను బృందానికి వివరించారు. వైద్యులు డాక్టర్ బలబీర్ సింగ్, డాక్టర్ ఫరీన్ సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 23 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

గద్దెలపైకి సమ్మక్క సారలమ్మ ఆగమనం

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని దేవక్కపల్లి, తోటపల్లి, ముత్తన్నపేట, వడ్లూర్, గుండారం గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం రాత్రి సమయంలో సారలమ్మ గద్దెపైకి ఆగమనం చేయగా గురువారం ఉదయం సమ్మక్క గద్దెపైకి ఆగమనం చేశారు. సమ్మక్క సారలమ్మ ఇరువురు వనదేవతలు గద్దెలపై ఆగమనం చేయడంతో భక్తుల మొక్కుల చెల్లింపులు ప్రారంభమయ్యాయి. వనదేవతల జాతర మహోత్సవాలకు మండలంలోని అయా గ్రామాల భక్తులు భారీగా తరలివస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతర నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ జే.క్రిష్ణారెడ్డి పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నారు.

ఆదర్శలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి పేర్లు ఏర్పాటు

నవతెలంగాణ-బెజ్జంకి

స్పందన

రాష్ట్రంలో ప్రభుత్వం, ముఖ్య మంత్రి, విద్యాశాఖ మంత్రి మార్పు జరిగి సుమారు రెండు నెలలు దగ్గరపడుతున్నా మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయ విద్యాశాఖ బోర్డ్‌పై గత ప్రభుత్వ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి పేర్లనే యథావిధిగా కొనసాగి స్తుండడంతో సిబ్బంది నిర్లక్ష్యంపై సోమవారం 'ఇంకా ముఖ్యమంత్రి కేసీఆరే..! అనే శీర్షికతో ఫిబ్రవరి 19న 'నవతెలంగాణ దినపత్రిక ' వార్తను ప్రచురించింది. ఆదర్శ విద్యాలయ ప్రధానాచార్యులు హర్జీత్ కౌర్ 'నవతెలంగాణ' వార్తకు స్పందించి విద్యాలయంలోని విద్యాశాఖ బోర్డ్‌పై గత ప్రభుత్వ వివరాలను తొలగించి ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి,విద్యాశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్లను బుధవారం ఏర్పాటు చేశారు.





పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పొద్దు తిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ మాజీ సూడా డైరెక్టర్, సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో 3 వేల ఎకరాల్లో పత్తి పంట సాగు జరిగిందన్నారు. పంట మార్పిడిలో భాగంగా రైతులు పొద్దు తిరుగుడు సాగు చేసుకున్నారనీ తెలిపారు. గత సంవత్సరం దాదాపు 4 వేల మంది రైతులు 37 వేలా 900 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు పండించారనీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రత్యేక చొరవతో గత సంవత్సరం రాష్టంలోనే మొదట సిద్దిపేట మార్కెట్ యార్డ్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించమన్నారు. ఈ సంవత్సరం సిద్దిపేట నియోజకవర్గంలో దాదాపు 2 వేల మంది రైతులు 3 వేల ఎకరాల్లో పొద్దు తిరుగుడు సాగు చేశారనీ, పొద్దు తిరుగుడు పండించిన రైతులు మద్దతు ధర రాకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ సంవత్సరం మద్దతు ధర రూ. 6760 ఉండగా మార్కెట్లో మాత్రం రూ. 4 వేల నుంచి రూ.5 వేలకే రైతులు అమ్ముకుంటున్నారన్నారు. ప్రతి క్వింటాళుకు దాదాపు రూ. 2 వేలు నష్టపోతున్నారనీ అన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ చూపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మద్దతు ధరకు సన్‌ఫ్లవర్ కొని రైతుల ప్రయోజనాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ దరిపల్లి శ్రీను, సత్తి రెడ్డి, మోహిజ్, సంతోష్, కదుర్ల హేమంత్ పాల్గొన్నారు.

యువతకు ఫిజికల్ డైరెక్టర్ రాజామల్లయ్య ఆదర్శం

-మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

53 ఏళ్ల వయసులో కూడా హాఫ్ మారతాన్ పూర్తి చేసిన ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజామల్లయ్యను యువత ఆదర్శంగా తీసుకొని తమ ఫిట్‌నెస్‌ను పెంపొందించేందుకు ప్రతి రోజు పరుగెత్తాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత పిలుపు నిచ్చారు. గురువారం హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఫిజికల్ డైరెక్టర్ రాజమల్లయ్య జన్మదిన సందర్భంగా 21 కిలోమీటర్ల దూరం (హాఫ్ మారథాన్) పరుగెత్తడం అభినందనీయమని అన్నారు. విందులు, కేక్ కటింగ్‌లకు ప్రాధాన్యత ఇవ్వకుండా పుట్టిన రోజున అందరూ ఎంతో కొంత దూరాన్ని పరిగెత్తి తమ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రాజామల్లయ్యను అభినందిస్తూ సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఐలేని అనితారెడ్డి, హుస్నాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కేడం లింగమూర్తి, హుస్నాబాద్ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వెంకన్న, స్ఫూర్తి సంస్థ అధ్యక్షులు పందిల్ల శంకర్, మిత్రమండలి -87 ప్రధాన కార్యదర్శి దొడ్డి శ్రీనివాస్, ఏజీపి న్యాయవాది కన్నోజు రామకృష్ణ పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు:ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి



నవతెలంగాణ - కొండపాక

చదువుతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. మండలంలోని దుద్దెడ జాగృతి అసోసియేషన్ 25 వసంతాల సందర్భంగా గురువారం ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు శ్రీకాంత్ రాసిన లైఫ్ కిల్స్ వితౌట్ స్కిల్స్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా కష్టపడి చదివి జీవితంలో మంచి పేరు ప్రతిష్టలు తెలుసుకోవాలన్నారు. ఆదర్శ మూర్తుల అడుగుజాడల్లో నడుస్తూ సమాజ నిర్మాతలుగా తయారు కావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. పూర్వకాలంలో చదువుకు అవకాశాలు లేకపోవడం పేదరికం తోడు కావడం వల్ల చదవలేకపోయారని దాంతో సంపద అంతా కొంతమంది చేతుల్లోనే ఉండిపోయిందన్నారు. ప్రస్తుత సమయంలో అన్ని అవకాశాలు ఉన్నాయని అప్పుడు చేసిన తప్పు ఇప్పుడు చేయకుండా అందరూ చదువుకుని ఉన్నతులుగా తయారు కావాలన్నారు. చదువుతోనే సంపద కలుగుతుందని ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కష్టపడి చదివి అనుకున్నది సాధించి తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎంపీటీసీ గురజాడ బాలాజీ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, చంద్ర భాను, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులు జాగృతి అసోసియేషన్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సభ్యులు వడ్లకొండ శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

టీపీసీసీ సభ్యులు ధర్పల్లి చంద్రం

నవ తెలంగాణ - సిద్దిపేట



కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలే నిదర్శనమని టీపీసీసీ సభ్యులు ధర్పల్లి చంద్రం, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఎస్పీ నాయకురాలు మంద వనజ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మహిళా కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా వనజను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఎంతో మంది పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. త్వరలోనే పెద్ద ఎత్తున సిద్దిపేటలో మహిళలు పార్టీలో చేరనున్నారన్నారు. రానున్న పార్లమెంటు, మున్సిపల్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ బావుటా ఎగరవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో మహిళ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా అవకాశం కల్పించినందుకు మహిళా కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రజిని, స్వప్న పాల్గొన్నారు.

గజ్వేల్ మున్సిపల్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలి

గత నాలుగేళ్లల్లో పెట్టిన ఖర్చులు బయట పెట్టాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ మున్సిపల్‌లో నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని, గత నాలుగేళ్ల కాలంలో కాలంలో పనులు, వాటి ఖర్చు వివరాలను బయట పెట్టాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు రోజులుగా స్థానిక కౌన్సిలర్లు పనులు పూర్తిగాక ముందే నిధులు కాజేశారని పత్రికల్లో వార్తలు వస్తున్నాయనాప్తురు. మున్సిపల్‌లోని ప్రజాధనం దుర్వినియోగంపై విచారణ జరిపించాలన్నారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మున్సిపల్ కౌన్సిల్ జరిగిన సందర్భంలో మీడియాకు అనుమతి ఉండేదని కానీ ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు మీడియాను కూడా అనుమతించడం లేదన్నారు. అసెంబ్లీ సమావేశం జరిగినప్పుడు లైవ్ ప్రచారం చేస్తున్న గజ్వేల్ మున్సిపల్ సమావేశానికి మాత్రం మీడియాకు అనుమతి లేకపోవడం శోచనీయమన్నారు. మున్సిపల్ ఖర్చులు జమ పద్దులను మొత్తం బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యుల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల పూర్తిగా అభివృద్ధి కుంటు పట్టిందన్నారు. గత ప్రభుత్వం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌కు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసిందని అవి లెక్కలు లేవన్నారు. అనేక వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాలువలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను గత ప్రభుత్వం ప్రోత్సహించిందని ప్రస్తుత ప్రభుత్వం విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా అందించాలి

జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ

నవ తెలంగాణ - సిద్దిపేట

అంగన్వాడీల ద్వారా పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా అర్హులకు అందించాలనీ జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్తు కార్యాలయంలో స్త్రీ, శిశు సంక్షేమం , సాంఘిక సంక్షేమం, పనులు, ఆర్థిక మరియు ప్రణాళికల స్థాయి సంఘ సమావేశాలు జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వేసవికాలం దృష్ట్యా త్రాగునీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలనీ, జాతీయ రహదారుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ అన్నారు. కుటుంబ కలహాలు ఎదుర్కొంటున్న వారికి సఖి సెంటర్లో అవగాహన కల్పించి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలన్నారు. మానవ సంబంధాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో 66 మంది మినీ అంగన్వాడీ సెంటర్లను అంగన్వాడీలుగా గుర్తించారన్నారు. ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేసే ప్రక్రియను చేపట్టాలన్నారు. దుర్గాబాయి మహిళా భవనం పూర్తిస్థాయిలో వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలు దృష్టిలో పెట్టుకొని హాస్టల్లో కనీస అవసరాలను కల్పించాలన్నారు. మరమ్మత్తుల పైన నివేదికతో ప్రతిపాదనలు రూపొందించాలని కోరారు. సిద్దిపేటలో 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలు గల వారికి కుట్టు మిషన్ల శిక్షణ ఇస్తూ వారికి కుట్టుమిషన్లు సైతం అందజేయడం జరుగుతుందన్నారు. చేర్యాల - జనగామ, సిద్దిపేట-మెదక్, హుస్నాబాద్-కరీంనగర్ జాతీయ రహదారుల పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ఓవర్ లోడ్ కెపాసిటీ దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు.



హరీశ్‌రావు కృషితోనే మార్గదర్శకంగా సిద్దిపేట మున్సిపాలిటీ

మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల

సిద్దిపేట బల్దియా వార్షిక బడ్జెట్ రూ.9851.16 లక్షలు

నవతెలంగాణ - సిద్దిపేట



మాజీ మంత్రి హరీశ్ రావు సహాయ సహకారాలు, కృషితో సిద్దిపేట పట్టణం రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల అన్నారు. సిద్దిపేట పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం చైర్ పర్సన్ మంజుల అధ్యక్షతన జరిగిన వార్షిక బడ్జెట్ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరయ్యారు. 2024-2025 సంవత్సరానికి రూ 98 కోట్లా 51 లక్షలా16 వేల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ ఏకగ్రీవ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్షిక బడ్జెట్‌కు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన పాలక వర్గం సభ్యులకు అభినందనలు తెలిపారు. దేశ వ్యాప్తంగా సిద్దిపేట మున్సిపాలిటీకి మంచి పేరు వచ్చిందన్నారు. సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సిద్దిపేట పట్టణ అభివృద్ధిలో తమ వంతు కృషిని అందిస్తున్న పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మిగితా మున్సిపాలిటీలన్నిటికి సిద్దిపేట మున్సిపాలిటీ ఎప్పుడు ఆదర్శంగా ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులు ,అధికారులు సమన్వయంతో పని చేసి సిద్దిపేట పట్టణానికి మరిన్ని అవార్డులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఋతుప్రేమ కార్యక్రమం, స్వచ్ఛ బడి దేశంలోని ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్రములో పన్నులు వసూలు చేయడంలో సిద్దిపేట మున్సిపాలిటీ ప్రథమ స్థానంలో ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధిలో తాను ఒక భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ మల్లికార్జున్, మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి

నవతెలంగాణ - సిద్దిపేట



ఈ నెల 25న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగే తెలంగాణ రచయితల వేదిక ఎనిమిదవ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి కోరారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మహాసభల కరపత్రం, గోడపత్రికను కవులు, రచయితలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమసమయంలో స్థాపించిన తెరవే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక నిర్వహించిందన్నారు. రాష్ట్ర సాధన అనంతరం ప్రజల పక్షం వహించి కలాల మద్దతు తెలియజేసిందని తెలిపారు. . ఈ సభలకు విశ్రాంత సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్. బి. సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభలను ప్రారంభిస్తారన్నారు. కవి అందెశ్రీ, ఆంధ్రజ్యోతి సంపాదకులు కె శ్రీనివాస్, ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు, జూకంటి జగన్నాథం ప్రసంగిస్తారని తెలిపారు . వర్తమాన సాహిత్యం-కవులు, రచయితలు కర్తవ్యాలు అంశంపై ప్రముఖ సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్, తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి, ఎదురవుతున్న సవాళ్ళు, పరిష్కారాలు అంశంపై డా సుంకిరెడ్డి నారాయణరెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. ముగింపు సభకు ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. కవులు, రచయితలు, కళాకారులు, సాహిత్యభిలాషులు అధిక సంఖ్యలో హాజరై సభలను విజయవంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో తెరవే జిల్లా అధ్యక్షులు మహమూద్ పాషా, ప్రధానకార్యదర్శి స్రవంతి మహిపాల్, మహేందర్, మోర మోహన్, వంగర నరసింహారెడ్డి, అశోక్ రాజు, ఉమాశంకర్, గోవర్దన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పర్కపెల్లి యాదగిరి పాల్గొన్నారు.

అక్కెనపల్లిలో గద్దెకు చేరిన సమ్మక్క

నవతెలంగాణ -నంగునూరు

మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో సమ్మక్క, సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం వైభవోపేతంగా సమ్మక్క గద్దెకు చేరుకుంది. సమ్మక్క,సారలమ్మ గద్దెల సమీపంలో పిలిగుండ్ల నుంచి సమ్మక్క తల్లిని శివసత్తుల పూనకాల నడుమ, దప్పు చప్పుళ్లతో అంగరంగ వైభవంగా గద్దెల వద్దకు తరలించారు. ఈ సందర్భంగా జరిగిన అపూర్వ ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు పిలిగుండ్ల నుంచి గద్దెల వరకు కిక్కిరిసి పోయారు. బుధవారం సారలమ్మ గద్దెకు రాగా గురువారం సమ్మక్క తల్లి గద్దెలకు చేరుకోవడంతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మండలంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకునే అవకాశం ఉన్నందున ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. శనివారం సమ్మక్క, సారలమ్మ తిరిగి వన ప్రవేశం చేయనున్నారు.



